# ఖర

- శ్రీ వేమూరి వేంకట రామనాథం.

క. "ఖర"యన "వాడిమి", "వేడిమి"
తెఱగున శబ్దార్థవేది తెల్పును; ప్రకృతి
స్థిరగుణ సమస్తమున కం
తరమున నిది నిల్చియుండునగు గుప్తముగా. 1

క. తలపును త్రచ్చెడు వాడిమి,
తలపెట్టిన చేతలందు తగు వేడిమియున్,
పలువుర నేలు దొరలలో
నెలకొల్పుము తగిన బలిమి నీకుండినచో. 2
(అన్నీ తెలుగు మాటల పద్దెము)

క. అరువది యేండ్ల వెనుక నీ
వరుదెంచిన భారతమ్ము యైనను దీనన్
పొరలును మానవ చర్యాం
తరములు, పోల్చెదవు నీ యనంత ప్రజ్ఞన్. 3

క. నీ యొక యేటి కొలువులో
మా యిరవున రేగుచున్న మాయోద్ధూత
శ్రేయో విరోధులపై
మోయింపవా కంచుఢక్క రూక్షప్రజ్ఞన్. 4

క. ఖర నిర్మలమౌ జ్ఞాన శి
ఖర ద్యుతిన్ కల్ల జేయగా, ననిమిషుడౌ
ఖరకరు సాక్షిగ వ్యర్థము
ఖర ప్రకృతి యంట కుండు గాక జనాళిన్. 5

1. వేది = విద్వాంసుడు; అంతరము = నడిమి చోటు; స్థిర = నిలుకడైన;
2. త్రచ్చెడు = చిలికెడు;
3. అంతరములు = భేదములు;
4. ఇరవు = స్థానము; ఉద్ధూత = కదలింపబడిన; శ్రేయోవిరోధములు = ధర్మమునకు అడ్డంకులు; రూక్ష = కఱకైన;
కొలువు = ఉత్సవవిశేషము;
5. ద్యుతి = కాంతి; అనిమిషుడు = వేలుపు; ఖరకరు = సూర్యుడు; మఖర = అసందర్భవచనము లాడునది.

*శ్రీ ఖర నామ సంవత్సర యుగాది శుభాకాంక్షలతో ...*